

# ఇంకో సారి రా!...

వి. శాంతారామ్

రాత్రి ఎనిమిది గంటలయింది. లింక్ ఎక్స్‌ప్రెస్ అప్పుడే వెళ్ళిపోయింది. రోజూ రద్దీగానున్న ప్లాట్‌ఫారమ్ ఎందుకో ఆ రోజు డల్‌గా వుంది.

హత్య చేసినవాడిలా, నేరస్తుడిగా, హంతకుడిలా భయపడుతూ, విచారంతో చివరి ప్లాట్‌ఫారమ్‌లో నున్న, చివరి సిమ్మెంటుబల్లపై కూర్చున్నాడు మధు పైకెత్తిన కనురెప్ప, క్రిందకు పడకుండా తదేక దృష్టితో ఏదో చూస్తున్నాడు. ఈ లోకంతో సంబంధము లేనట్టు ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు

మధు బి యస్. సి. ఫైనల్ పరీక్షలు వ్రాసి ఫలితాలు కోసం ఎదురుచూస్తున్నాడు. తల్లి చేతికున్న రెండు బంగారు గాజులు అమ్మి, ఇంటర్‌మీడియట్‌లో జాయిను చేసాడు చెల్లెలు పద్మను. బి యస్ సి తో చదువును ముగించుకోవాలనుకున్నాడు తను ఎందుకంటే పెళ్లి కాని చదువుచున్న చెల్లెలు, ముసలి తల్లి తనపైనే ఆధారపడివున్నారు కూర్చొని తినటాన్కి ఆస్తి, పాస్తులేమి తన తండ్రి వుంచలేదు వున్నవి కాస్త అమ్మేశాడు ఏదైనా ఆఫీసులో ఉద్యోగము సంపాదించాలంటే కనీసం ముఖ్యమంత్రి రికమెండేషన్ లేదా మనిషిని ఆకర్షించే యంత్రము (ధనము) వుండాలి అలాంటివేవి మధుని వరించ లేదు అవన్నీ మధుకి దూరంగానే వున్నాయి పైగా "ఫార్‌వర్డ్ కాస్ట్"

"రేపే మన జాతకాలు" తన స్నేహితుడు రమణ గొంతు వినిపించింది మధుకు

జాతకాలంటే నమ్మని మధు, ఎందుకో ఉలిక్కిపడ్డాడ

"ఏమిట్రా రమణ, జాతకాలేమిటి?" అడిగాడు మధు

"అదేన్రా, మన పరీక్ష ఫలితాలు రేపేనట'

"అంతేనా. వస్తే ఏమి, రాకపోతేనేమి? ఫస్టుక్లాసులో పాస్‌య్యినా ప్యూన్ పోష్టు ఐనా రాదు, మనది ఫార్‌వర్డు" అన్నాడు మధు

సిగ్నల్ పడింది. తొమ్మిదిగంటల పాసింజర్‌కే కాబోలనుకున్నాడు మధు. ఇద్దరూ మెయిన్ రోడ్డు వైపు నడిచారు — అది వాళ్ల సాయంకాలం చర్య.

* * *

"అన్నయ్యా, ఫిజిక్స్ రికార్డు లేదని, ఈరోజు ప్రాక్టికల్ క్లాసుకి రానివ్వలేదు" అని చెల్లెలు, "రేపు శనివారము, గోధుమరవ్వ లేద"ని తల్లి.

ఇవన్నీ వినేసరికి మతి పోయినట్లనిపించింది మధుకు.

రేపు రికార్డు కొంటానని, ఏదోవిధంగా ఒప్పించాడు పద్మను.

ఆరోజు ఎందుకో భోజనం కూడా సరిగ్గా చేయలేదు. పడుకోవాలంటే నిద్రపట్టడంలేదు. చెల్లెలు మాట, తల్లి మాట చెవిని మార్మ్రోగుతున్నాయి.

* * *

మరునాడుదయం టౌనులోకి పోయాడు మధు. ఎందుకో ఆరోజు చాలామంది విద్యార్థులతోనే నిండివుందా టౌను కొందరు సంతోషంగా, మరికొందరు విచారంగా వున్నారు

"రేపే మన జాతకాలు" రమణ మాటలు గుర్తుకొచ్చాయి మధుకు

రిజల్ట్సు వచ్చాయన్న ఆతృతతో పేపరుకోసం తిరుగుతున్నాడు. కాని ఎవ్వరు యివ్వడంలేదు.

"మధు, అభివందనాలు నీది ఫస్టుక్లాసు." తన చేతిలోనున్న పేపరు అందించాడు రమణ.

నిజమే! మధు నెంబరు ఫస్టుక్లాసులో వుంది అంతేకాదు. తాను చదివిన యూనివర్సిటీకే ఫస్టు. రిజల్ట్సు కొద్దిగా మనశ్శాంతి నిచ్చాయి మధుకు

సంతోషంతో ఇంటికి వెళ్లాడు. అప్పుడే తన చెల్లెలు ప్రత్యక్షము, పుస్తకము లేదని

ఎలాగైతేనేమి, చివరకు చిన్న ప్రవేటు కంపెనీలో, రోజు కూలిగా ఉద్యోగము వచ్చింది మధుకు రోజుకు నాల్గు రూపాయలకు ఎక్కువ లేకుండా సంపాదించి, కుటుంబాన్ని నడిపిస్తున్నాడు మధు.

* * *

"అన్నయ్యా, నీకేదో కవరు వచ్చింది" తన చెల్లెలు మాట వినిపించింది మధుకు.

"ఏదమ్మా?" ఆతృతగా అడిగాడు మధు.

ఎర్రటి కవరు చేతికందించింది పద్మ.

కవరు విప్పి చదివాడు మధు అంతులేని సంతోషం కలిగింది!

రేపే పెద్ద ఉద్యోగస్థుడు కాబోతున్నాడన్న కాంక్ష చెల్లెల్ని, తల్లిని పూలలో పెట్టి పెంచుతానన్న కోరిక, అన్నీ రేపే ఫలిస్తాయి.

'చెల్లీ' గట్టిగా పిలిచాడు మధు.

'ఏమన్నయ్యా?'

"రేపేనమ్మ, రేపే. ... . "

"ఏమిటన్నయ్యా?"

"రేపేనమ్మ. పెద్ద ఉద్యోగిని కాబోతున్నాను ఈ రోజుతో మన పేదరికమునకు స్వస్తి

'శంకరాభరణం'లో మంజుభార్గవి →

# ఇంకోసారి రా...

చెప్పేవ్వామమ్మా, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌కు యిన్నాళ్ళకు నాపై దయ కల్గిందమ్మ

రేపే వీ రికార్డు కొంటావమ్మా అమ్మ వచ్చాక అమ్మతో ఈ విషయం చెప్ప, అని ఇంటర్వ్యూకు బయల్దేరాడు

*　　*　　*

క్యూలో నిలబడ్డాడు తన పేరు పిలవగానే లోనకు పోయాడు మధు గంభీరంగా నల్గురు ఆఫీసర్లు కుర్చీలలో కూర్చున్నారు

మధు స్వరూపము చూడగానే అతని బ్రతుకు ఆఫీసర్లకర్థమైంది మధుకు ఉద్యోగమిస్తే వారికి ముట్టేది విబూది అని

"నమస్కారమండి" రెండు చేతులు ఎత్తాడు మధు

"ఎంతవరకు చదువుకున్నావయ్యా?" అనడిగాడొక ఆఫీసర్

"ఏమైనా ఆస్తులున్నాయా?" అనడిగాడు మరొక ఆఫీసర్

"నీకు పెళ్లి అయిందా?" అడిగాడు మూడవవాడు

ఈ ప్రశ్నలకు జవాబులెలా చెప్తే ఉద్యోగమిస్తారో అర్థమవలేదు మధుకు

ఫైలు తీసి, సర్టిఫికేట్లు చూపించాడు

అన్నీ ఫస్టుక్లాసులే కాని "ఫార్వర్డు" అన్నాడొక ఆఫీసర్, "ప్చ్" అని పెదవివిరచి

సగం మతి పోయినట్లు అనిపించింది మధుకు

"మరోసారి ఇంటర్వ్యూకు పిలుస్తాము అప్పుడు రావయ్యా!" అని తగిలేశారు మధును

అతనికి పూర్తిగా మతి పోయినట్లనిపించింది అంతేకాదు నిజంగా మతి పోయింది!

మతి పోయిన మధుకు ఇల్లు యెక్కడుందో తెలీలేదు

అన్న ఉద్యోగస్తుడై వస్తాడని చెల్లెలు, కొడుకు ఆఫీసరై వస్తాడని తల్లి, ఎదురుచూస్తూ వుండిపోయారు అతనికి యిల్లు ఎక్కడవుందో జ్ఞాపకం వస్తేకదా వస్తాడు? •


ఆంధ్రపత్రిక
దినపత్రికలో
* మన సినిమాలు
* ప్రేక్షకుల తీర్పు
శీర్షికలు
చూస్తున్నారా?


